https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 బుధవారం సెప్టెంబర్ 20-2023 https://vijayamdaily.com








# తుమ్మల @ఖమ్మం

## పాలేరు టిక్కెట్‌పైనే తుమ్మల గురి



- ఖమ్మం పంపించేందుకు కాంగ్రెస్ నిర్ణయం..?
- ఖమ్మంలో గెలుపు తథ్యమని భావిస్తున్న అధిష్టానం
- ఖమ్మంలో తుమ్మల పోటీ చేయాలని కోరుతున్నా సామాజిక వర్గం
- 20న లేదా 22న ఖమ్మంకు తుమ్మల..?
- భారీగా స్వాగత ఏర్పాట్లు..నాయకన్ గూడెం నుంచి భారీ స్వాగతం.?
- పస్ట్ ఈజీ బెస్ట్ ప్రోగ్రామ్‌గా ఏర్పాట్లుండే అవకాశం

6లో..

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది... కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ టిక్కట్ తుమ్మలకు దాదాపుగా ఖాయమైనట్లు గాంధీభవన్ నుంచి సమాచారం.. ఎక్కడ పోగొట్టుకున్నామో.. అక్కడే దొరకబట్టాలనే సామేతను పట్టువీడని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాలేరు టిక్కెట్ ఇవ్వాలని తన డిమాండ్‌ను కాంగ్రెస్ అదిష్టానం ముందు పెట్టగా, టిక్కెట్ కేటాయిస్తామనే హామిమేరకు ఆయన పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తోంది.. అందుకే పాలేరు కావాలనుకున్నప్పటి సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఖమ్మం టిక్కెట్ ఏ తుమ్మల నాగేశ్వరరావు అన్నట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించి ఇప్పటి వరకు ఖర్చు చేసి కార్యకర్తలకు అండగా ఉన్న నాయకులు కొంత నిరాశ చెందినప్పటికి పార్టీ అధిష్టానం పై నమ్మకం ఉందని, మాకే టిక్కెట్ వస్తుందని ఆశిస్తున్నారు. పాలేరు నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై రాజకీయ విశ్లేషణాత్మక కథనం..

---

### రఘునాథపాలెం మండలానికి

# మహర్దశ..!

**రోడ్ల నిర్మాణానికి రూ.12.40కోట్ల మంజూరు**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.. హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు..**




(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలానికి మహర్దశ పట్టింది. మండల ప్రజల విజ్ఞప్తి మేరకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో గ్రామీణ రహదారుల నిర్మాణం(సీఆర్ఆర్) గ్రాంట్ నుండి 6 కొత్త బ్లాక్ టాప్ (బీటీ) రోడ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. గణేశ్వరం నుండి దొనబండ్ రూ. 3.30 కోట్లు, రఘునాదపాలెం నుండి జింకల్ తండా జెడ్పీ రోడ్ వరకు రూ.2.50 కోట్లు,




మీగతా 6లో..

---




### బంగారు తెలంగాణ

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ హస్తం సామాన్యుల కు అభయహస్తం
- కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ హామీలను అమలు చేస్తాం
- చింతకాని మండలంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు అందజేసే కార్యక్రమంలో సీఎల్పీ నేత మల్లు భట్టి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలను వంద రోజులలో అమలు పరుస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తుక్కుగూడ లో జరిగిన సభలో సోనియా గాంధీ ప్రకటించిన సంక్షేమ

మీగతా 6లో..

---

### జీళ్ళచెరువులో కొలువుదీరిన

# వినాయకుడు

**విగ్రహం వద్ద పూజలు చేసిన దుర్గాప్రసాద్, రాయల**

**ఘనంగా సన్మానించి కమిటీ బాధ్యులు**

మీగతా 6లో..



కూసుమంచి, సెప్టెంబర్ 17(విజయంన్యూస్):-

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని మందుల కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం దాత సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య-ఎల్లమ్మ దంపతులు పీఠలపై కుర్చోని ప్రత్యేక పూజలు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

# బీఆర్ఎస్ గూటికి కోనేరు చిన్ని

- మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిక
- కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రులు కేటీఆర్, పువ్వాడ

(కొత్తగూడెం-విజయం న్యూస్)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు కోనేరు (చిన్ని) సత్యనారాయణ, వారి అనుచరులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..సింగరేణికి శత్రువు మోడీ. కేంద్రం అధికారంలో ఉన్న పార్టీ చేసిందేమీ లేదు.ఏదో రకంగా ప్రజల అటెన్షన్ డైవర్షన్ చేయాలని కేంద్రం చూస్తోంది. మతాల పేరిట రెచ్చగొట్టి పాత గాయాలను రేపుతోంది.మతాల మంటల్లో చిచ్చుపెట్టి చలి కాగాలని కేంద్రం చూస్తుంది. ఈ 9ఏళ్లలో కేంద్రం ఏనాడూ తెలంగాణను ఆదుకోలేదు. భద్రాచలం అయిదు మండలాలు ఏపిలో కల్పింది బీజేపీ. బయ్యారం ఉక్కు కర్మాగారం చట్టం లో పెట్టీ ఇప్పటికీ ఇవ్వలేదు.రైతు బందు ద్వారా రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు జమ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నరు. కిషన్ రెడ్డి కి సిగ్గు, లజ్జ ఉంటే మోడీ ఇంటి ముందు ధర్నా చెయ్యి. కేంద్రం ఇచ్చే ఉద్యోగాలు ఇవ్వమని అడుగు. దిక్కుమాలిన దందాలు ధర్నాలు చేస్తోంది ఇక్కడ బీజేపీ నాయకత్వం. గ్యాస్ ధరలు పెంచిన బిజెపికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చేయాలి. రూపాయి విలువ రోజురోజుకు పడిపోతోందని అన్నారు. మణిపూర్ మండుతున్న పట్టించుకోవటం లేదు. ఎన్నికలు వస్తున్నాయి అని రజాకార్



సినిమా తీసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని బీజేపీ చూస్తోందని ధ్వజమెత్తారు.దిగజారి పోయిన ప్రధాని ఓ వైపు, మరో వైపు కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అడ్డుకుంటున్నారు. అధికారం దూరం అవుతుంది అని ఫ్రస్టేషన్ లో కాంగ్రెస్ అడ్డమైన హామీలు ఇస్తోంది. కాంగ్రెస్ అధికారిక రాష్ట్రంలో ఎక్కడైనా 4వేల పెన్షన్ లు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఎవడు ముఖ్యమంత్రో తెలియదు. వీళ్ళు ఆరు గ్యారంటీ లంటు మోసం చేస్తున్నారని విమ్మర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలో వస్తె సంక్షేమం వెనక్కి పోతుందని, రాజకీయ అస్థిరత తెలంగాణలో ఖాయం. తెలివి లేని,



ఆలోచన లేని, వ్యూహం లేని వాళ్ళు, డబ్బు సంచులతో దొరకిన వాళ్ళు ఇలాంటి హామీలు రాసిచ్చారని ఆరోపించారు. కర్ణాటక లో పవర్ హాలిడే, కరెంట్ కోతలు ప్రారంభం అయ్యాయని, అభివృద్దికి పైసలు లేవని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమర్ చెప్పారని అన్నారు. ఇది నా కవిత్వం కాదు.. ఖమ్మం లో కొంత మంది నాయకులు టికెట్ రాలేదు అని పార్టీ వీడి వెళ్ళారు, వాళ్ళ సమస్య, ప్రజల సమస్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు సీతారామ ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మా ప్రభుత్వమే కచ్చితంగా మూడవ సారి గెలుస్తామని, సీతారామ ప్రాజెక్టు ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తామన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే లు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ నగరంలో పరుగులు తీయనున్న "గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు"

**పర్యావరణ హితమైన బస్సులను అందుబాటులోకి తెస్తోన్న టీఎస్ఆర్టీసీ.**
**20న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం**
**నగరవాసులకు మరింత సుఖవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణం**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పర్యావరణ హితమైన బస్సులను పెంచే దిశలో టి.ఎస్.ఆర్టీసీ కసరత్తు చేసి ఆ దిశగా అడుగులు వేస్తోంది. నగరవాసుల కోసం నూతనంగా "గ్రీన్ మెట్రో లగ్జరీ" ఏసీ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. బుధవారం




నుంచి ఈ బస్సులు నగరంలో పరుగులు తీయనున్నాయి. మొత్తం 50 గ్రీన్ మెట్రో లగ్జరీ ఏసీ సర్వీసుల్లో మొదటి విడతగా 25 బస్సులు వస్తున్నాయి. బుధవారం (ఈ నెల 20న) ఈ బస్సుల్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గచ్చిబౌలి స్టేడియం దగ్గర ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎం.ఎల్.ఎ, వీసీ అండ్ ఎండీ వి.సి.సజ్జనర్, ఐ.పి.ఎస్ కూడా పాల్గొంటున్నారు. పర్యావరణ హితం, కాలుష్య నివారణతో పాటు ప్రయాణీలకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించనున్నాయని, మిగిలిన 25 బస్సులు నవంబరు నాటికి అందుబాటులోకి రాగలవని టి.ఎస్.ఆర్టీసీ ప్రకటించింది. ఈ బస్సులు వంద శాతం వాయు కాలుష్యాన్ని వెదజల్లవు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 225 కిలోమీటర్లు ప్రయాణించే సౌలభ్యం ఉంటుంది. 3గంటల నుంచి 4 గంటల లోపు వంద శాతం పూర్తి ఛార్జింగ్ అవ్వడమే కాకుండా క్యాబిన్ , సెలూన్‌లో రెండు చోట్ల సెక్యూరిటీ కెమెరాలు, ఒక నెల బ్యాకప్ సదుపాయాలు కలిగి ఉన్నాయి.

## ప్రయాణంలో ఆహ్లాదాన్ని పంచే గ్రీన్ లగ్జరీ ఏసీ బస్సుల ప్రత్యేకతలివే.

**12 మీటర్ల పొడవు గల ఈ గ్రీన్ లగ్జరీ ఏసీ బస్సులు అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. 35 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో ప్రతి సీటు వద్ద మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు రీడింగ్ ల్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు ప్రతి సీటు వద్ద పానిక్ బటన్ సదుపాయం ఉంది. వాటిని టీఎస్ఆర్టీసీ కంట్రోల్ రూంనకు అనుసంధానం చేయడం జరుగుతుంది. ప్రతి బస్సులోనూ 2 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంటుంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్ఈడీ బోర్డులుంటాయి. అందులో గమ్యస్థానాల వివరాలు కనిసిప్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సుల్లో ఉంటుంది.**

# మన ఊరు-మన బడి మొదటి విడత పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):**

మన ఊరు-మన బడి కార్యక్రమంలో మొదటి విడత పనులను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు-మన బడి కార్యక్రమ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలలు ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 195 పాఠశాలల పనులు పూర్తి కాగా, 77 పాఠశాలలు పెయింటింగ్ తో సహా పనులు పూర్తి చేసుకున్నట్లు ఆయన అన్నారు. 95 పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ ల సరఫరా జరిగినట్లు ఆయన తెలిపారు. పనులు పూర్తయిన వాటిలో ఇంకనూ 118 పాఠశాలలకు పెయింటింగ్ పనులు కావాల్సి ఉందని పెయింటింగ్ ఏజన్సీ తో మాట్లాడి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 231 చోట్ల పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. 44 పాఠశాలలకు ఫర్నిచర్ సరఫరా జరిగినట్లు ఆయన తెలిపారు. 41 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువ, 89 పాఠశాలల్లో 50 శాతం కంటే తక్కువ ఇజిఎస్ పనులు జరిగినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇ లు, డిఇ లు తదితరులు పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

## తుమ్మల రాజకీయ ప్రస్థానానికి మరో అడుగు"

# -"ఇది కాంగ్రెస్‌కు ముందడుగు"

తుమ్మల 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం నందు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖమ్మంజిల్లా రాజకీయాలలో ఒక చారిత్రక ఘట్టం గా అభివర్ణించ వచ్చు. అంతేకాదు తుమ్మల జీవితంలో మరో అడుగు అది కాంగ్రెస్ పార్టీకి ఒక ముందడుగు అని కూడ ప్రజలు విశ్లేస్తున్నారు. దేశంలో ఏ రాజకీయ నాయకుడైన తన స్వలాభాపేక్షతో తనకు అనుగుణంగా రాజకీయ నిర్ణయాలు తీసుకొంటారు.కాని తుమ్మల ప్రమేయం లేకుండా కేసీఆర్ చేసిన రాజకీయ ద్రోహనికి ప్రజలే ఆగ్రహంతో ఉప్పొంగి ఉవ్వెత్తున నిరసన తెలిపి తుమ్మల రాజకీయాలు నుండి నిష్క్రమించకుండా బాసటగా నిలబడ్డారు. తుమ్మల ప్రజా క్షేత్రం లో లక్ష్యానికి అనుగుణంగా రాజకీయ విజేతగా నిలబెట్టి గండుగులపల్లి పంపాలని ప్రజలు నిర్ణయించారు. తిరిగి ఎన్నికల బరిలో నిలబడి పోటీ చేయాలి, మీకు జరిగిన రాజకీయ అన్యాయానికి మేము మీకు అండగా ఉన్నాం అని పార్టీ లకు, రాజకీయాలకు అతీతంగా రోడ్లపైకి వచ్చి ప్రజలు, అభిమానులు స్వాగతం పలికారు. ఇది గమనించిన తుమ్మల ప్రజల యొక్క ఆకాంక్షకు అనుగుణంగా నేను ఎన్నికల్లో పోటీ చేస్తాను అని ప్రజలను ఉద్దేశించి భావోద్వేగాలతో ప్రజల మధ్య తన అభిప్రాయం వెలిబుచ్చారు. అంతవరకూ బాగానే ఉన్నా ప్రజలే కాంగ్రెస్ కు వెళ్ళాలి తిరిగి పోటీ చేయాలి అని ప్రజలే ఒక నిర్ణయం తీసుకున్నారు. ప్రజానిర్ణయానికి అనుగుణంగా కాంగ్రెస్ లోకి వెళ్ళటానికి తుమ్మల నిర్ణయం తీసుకొనక తప్పలేదు అని చెప్పవచ్చు.



తుమ్మల రాజకీయ జీవితం తరిచి చూస్తే తన 40 సంవత్సరాల రాజకీయ పోరాటం ఒక పూల బాట అని చెప్పడానికి వీలులేదు. ఎందుకంటే సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన తుమ్మల రాజకీయాలకు యన్.టి.ఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితుడై రాజకీయ అరంగేట్రం చేసిన తుమ్మల పోటీ చేసిన మొదటి సారే ఓటమి పాలయ్యారు. అంతే కాదు కాంగ్రెస్ కురువృద్ధుడు జలగం వెంగళ్ళరావు కుటుంబానికి ఎదురొడ్డి రాజకీయాలలో నిలబడడం అంత ఆశామాశి కాదు. దానికి తోడు ఆనాడు ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. తెలుగుదేశం పార్టీ మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని యన్ టి ఆర్ నిర్ణయం తీసుకొనటం తుమ్మలకు పెను సవాల్ గా మారింది. అటు జలగం కుటుంబంను ఇటు కాంగ్రెస్ ను ఎదుర్కొంటు మరోపక్క మిత్రపక్షాల చెలిమి కొనసాగించడం తుమ్మలకు కత్తిమీద సాములా అయింది. మరోవైపు పార్టీ లో తెలుగుదేశం పార్టీ వర్గపోరుతో కోనేరు నాగేశ్వరరావు గ్రూప్ ను తట్టుకొని పార్టీలో ముందుకు సాగిన వైనం తుమ్మలను రాజకీయాలలో రాటుదేలేలా చేశాయి అనవచ్చు.

దీనికి తోడు ఏదైతే యన్ టి ఆర్ అభిమానం తో రాజకీయాలలోకి వచ్చారో ఆనాటి లక్ష్మీ పార్వతి విదానాలకు వెతిరేకంగా యన్ టి ఆర్ ను వెతిరేకించవలిసిన సంకటిత పరిస్థితి ఎదుర్కొంటు చంద్రబాబు తో కలిసి నడవక తప్పలేదు. తన అభిమానాన్ని చంపుకొని చంద్రబాబు తో ముందుకు సాగే రాజకీయ పరిస్థితులు తుమ్మలను రాజకీయ అనుభవశాలిగా మలుసుకొనుటకు దోహదపడింది. తుమ్మలను అడుగు అడుగు నా రాజకీయాలు వెన్నంటి వెంటాడుతునే ఉన్నాయి. అనుక్షణం తనని తాను పరీక్షించుకొని రాజకీయ అడుగు లు వేసే సంకటిత స్థితి తుమ్మలది అని చెప్పవచ్చు. ఎందుకంటే తద్వారా జరిగిన తెలంగాణ రాజకీయ పరిణామాలు రాష్ట్ర విభజన అనంతరం తెలుగుదేశం పార్టీని వీడి కేసీఆర్ తో చేతులు కలపడానికి కన్నీటి పరియాంతం అయ్యారు తుమ్మల. ఆనాటి టి.ఆర్.యస్ పార్టీ లో చేరి ఖమ్మంజిల్లా ముఖచిత్రం మార్చేశారు అభివృద్ధి ప్రదాతగా పేరుతెచ్చుకొన్నారు. తదుణుగుణంగా జరిగిన ఎన్నికల్లో తుమ్మల రాజకీయ జీవితం నీలి నీడలా వెంటాడి రాజకీయ కుట్రకు పాలేరు లో బలైపోయి ఓడిపోయారు తుమ్మల. రాకీయ విశ్రాంతి తీసూకొందాం అనుకొనుకొంటున్న సమయాన తుమ్మల ఓటమి ఎంతో బాధించింది. తాను ఆశించిన సీతారామా ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాల కల సాకారం కాకుండా తన రాజకీయ జీవితం ముగించడమైనది అని మదనపడుతున్న తరుణంలో ఒక్కసారిగా ప్రజలనుండి విశేషమద్దతు లభించి ప్రజలు తుమ్మలకు అండగా నిలబడి కాంగ్రెసు పార్టీలో చేరేలా ప్రజలు బాసటగా నిలబడ్డారు. ఇలా తుమ్మల రాజకీయ కష్టాలకు ,అవమానాలకు ,ఓటమి జరిగిన ప్రతీసారి తుమ్మలకు ప్రజలు అభిమానులు వెన్నంటి నిలబడి తన రాజకీయ జీవితాని నాలుగు దశాబ్దాలుగా ప్రజలు, అభిమానులు అండగా నిలడడ్డారు అనడం లో అతిశయోక్తి లేదు. ఇంతటి సుదీర్ఘ అభిమానులు కలిగిన రాజకీయ నాయకుడు దేశంలో లోనే అరుదైన నాయుడు తుమ్మల అని చెప్పడం లో సందేహం లేదు.! లిఇప్పుడు తన రాజకీయ అనుభవం తో కాంగ్రెస్ నాయకులను కలుపుకుని ఒకే తాటి పైకి తెచ్చి ప్రజలను చైతన్య పరిచి ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని10 అసెంబ్లీ స్తానాలు గెలిపించడంలో కీలకపాత్ర పోషించి తాను గెలిచి ఇతరుల గెలుపు కొరకు కృషి చేసి శభాస్ తుమ్మల అనిపించుకోవల్సిన గురుతరబాద్యత తన పై ఉంది. అంతేకాకుండా కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకొనిరావడంలో ఎంతో క్రియాశీలకంగా జిల్లాలో పనిచేయవలిసిన అవసరం తుమ్మల భుజస్కంధాలపై ఉంది. ముఖ్యంగా రాజకీయ పెద్దన్నగా బట్టివిక్రమార్క, తంమ్మల కంటే ముందు కేసీఆర్ పై రాజకీయ దూకుడు తో పనిచేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు జిల్లా సీనియర్ నాయకులతో కలిసి పనిచేసి సమిష్టి కృషితో జిల్లాలోని పదికిపది స్తానాలు కాంగ్రెస్ కు కానుకగా ఇవ్వడం లో తుమ్మల రాజకీయ భూమిక ఎంతో కీలకం. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సమిష్టి కృషి తుమ్మలకు, కాంగ్రెస్‌కు ఆశించిన విజయం సాధించి పెడుతుందని ఆశిద్దాం.



**లోడిగ వెంకన్నయాదవ్.**
**సామాజిక వేత్త .పాలేరు**

---

# ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరుచుకున్న వారికే జీవో 58



## కలెక్టర్ వి.పి.గౌతమ్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి ప్రభుత్వం జీవో 58 ద్వారా కల్పించిన క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్, అధికారులతో జీవో 58 అమలు ప్రక్రియ పురోగతిపై సమీక్షించి, సమర్పించిన ఫైళ్ల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర పరిశీలన ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేపట్టాలని అన్నారు. జిల్లాలో జీవో 58 క్రింద క్రమబద్ధీకరణ కు 17046 దరఖాస్తులు రాగా, 14266 దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పూర్తికాగా, మిగులు 2780 దరఖాస్తుల క్షేత్ర పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చిరునామా రుజువు నిమిత్తం ఓటర్ ఐడి, ప్రాపర్టీ ట్యాక్స్, రేషన్ కార్డులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉంటున్న నివాసం నెంబరు, ఆధారాల్లో ఉన్న ఇంటి నెంబర్ సరిచూడాలన్నారు. జీవో 58 పోర్టల్ లో స్ట్రక్చర్ ఉందా లేదా చూడాలన్నారు. స్థల స్వాధీనం అన్నది మాండేటరీ అని ఆయన తెలిపారు. 2019, ప్రస్తుత గూగుల్ ఎర్త్ మ్యాప్ సమర్పించాలన్నారు. ప్రతి దరఖాస్తును హాబీటేషన్ వారిగా చేపట్టాలన్నారు. జిల్లాలో జీవో 58 క్రింద క్రమబద్ధీకరణ ప్రక్రియ త్వరలోనే పూర్తి చేసేలా పర్యవేక్షణ అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఎస్డీసి రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్డీవో కార్యాలయ డీఏఓ శైలజ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# జీళ్ళచెరువులో కొలువుదీరిన వినాయకుడు

(మొదటిపేజీ తరువాయి..)

పిసిసి సభ్యులు, పాలేరు నియోజకవర్గ నాయకులు రాయల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ హాజరై ప్రత్యేకంగా పూజలు చేశారు. వినాయక మండపం వద్ద అతిథులను గణేష్ కమిటీ ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలు పాడి పంటలతో ప్రజలంతా జీవించే విధంగా ఆ



గణనాథుడు ఆశీర్వదించాలని కోరారు. రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో అభిమానంతో మమల్ని పిలిచి ప్రత్యేక పూజలు చేయించిన ఉత్సవ కమిటీకి ధన్యావాదాలు తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా ఉండే విధంగా చూడాలని, భక్తులందరికీ గణేశ్వరధు చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంట్ర అంజయ్య, అయితగాని రాంగోపాల్, యాదగిరి, పెంట్ర ప్రసాద్, పెంట్ర రమేష్, పెంట్ర వెంకన్న, గుమ్మడెల్లి నరేష్, నగేష్, వెంకటేశ్వర్లు, వీరబాబు, తరుణ్, ఉపేందర్, వెంకన్న, బక్కయ్య , గురువులు, రిక్కి, హరీష్, కార్తిక్ తదితరులు హాజరైయ్యారు.

# పాలేరులో కాంగ్రెస్ అధికారంలో తథ్యం

**ఆరు గ్యారంటీ స్కీమ్స్ ను ప్రభుత్వం రాగానే అమలు చేస్తాం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్**

**మల్లాయిగూడెం గ్రామంలో ఇంటింట కరపత్రాలను పంపిణి చేసిన కాంగ్రెస్ నేతలు**




**(కూసుమంచి-విజయం న్యూస్)**

పాలేరు నియోజకవర్గంలో మరోసారి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆరోపించారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం మల్లాయిగూడెం గ్రామంలో విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ విడుదల చేసిన 6గ్యారెంటీ కార్డు లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందన్నారు. గతంలో ఉచిత విద్యుత్ ఇచ్చినట్లే అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోనే ఈ 6 గ్యారంటీ లు అమలు చేస్తాం అని ఈ గ్యారంటీ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 వందల రూపాయలు వారి అకౌంట్ లో వేస్తాం పించన్ కు ఇది సబందం లేదన్నారు. 500 వందలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రాష్ట్రం లో ఎక్కడకు తిరిగిన బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. రైతు భరోసా ద్వారా ఎకరాకు 15 వేల రూపాయలు ప్రతి రైతుకు ఇస్తాం. కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తింప చేస్తామని భరోసానిచ్చారు. వరి పంటను మద్దతు ధర కొనుగోలు చేయడంతో పాటు అదనంగా క్వింటాకు బోనస్ గా 500 రూపాయిలు రైతులకు చెల్లిస్తామని తెలిపారు. కూలీలకు ఏడాదికి ఒకరికి 12 వేల రూపాయలు వారి అకౌంట్ లో వేస్తామని స్పష్టం చేశారు. గృహ జ్యోతి పథకం తీసుకొచ్చి 200 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయిలు అందిస్తామని హామినిచ్చారు. యువతకు 5 లక్షల వరకు గ్యారంటీ కార్డ్ ఇస్తాం. మీ చదువుల కోసం వాడుకొడానికి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ హామీలు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన మొదటి 100 రోజుల్లో అమలు చేస్తామని హామినిచ్చారు. ఇవ్వన్నీ కూడా కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ..సోనియా గాంధీ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలందరికీ ఏం చేయబోతున్నామో గ్యారెంటీ కార్డు రూపొందించారని తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన సభలో ఆరు విషయాలు సోనియా గాంధీ వివరించారని, కాంగ్రెస్ అభిమానులు అందరూ గ్యారెంటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధులు మద్ది శ్రీనివాస్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, ఎండీ.హాఫీజుద్దీన్, యువజన నాయకుడు నియోజకవర్గ ఆశావాహుడు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల



పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, మట్టె గురవయ్య, కళ్లెం వెంకట్ రెడ్డి, కిసాన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య తదితరులు హాజరైయ్యారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ గెలుపు తథ్యం

**6 హామీల కార్డులను ప్రజలకు పంపిణీ చేసిన సీడబ్ల్యూసీ మెంబర్, మాజీ ఎంపీ విహెచ్**

**పీసీసీ మెంబెర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ అధ్వర్యంలో కార్డుల పంపిణి**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలుపు తథ్యమని జారా?ండ్ ఎఐసిసి ఇంచార్జ్, సీడబ్ల్యూసీ సభ్యుడు అవినాష్ పాండేజీ స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గం, పీసీసీ మెంబెర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం గ్రామంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే వంద రోజులలో అమలు పరిచే సంక్షేమ పథకాల గ్యారంటీ కార్డులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసే కార్యక్రమాన్ని జార?ండ్ ఎఐసిసి ఇంచార్జి, సీడబ్ల్యూసీ సభ్యుడు అవినాష్ పాండేజీ వి హనుమంతరావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: దక్షిణాది రాష్ట్రంలోని మహిళల కోసం అతిపెద్ద ప్రకటన చేసిన సోనియాగాంధీ 'మహాలక్ష్మి పథకం' పథకం ద్వారా రాష్ట్ర రవాణా బస్సుల్లో 500 సబ్సిడీ గ్యాస్ ఉచిత ప్రయాణం మాత్రమే కాకుండా, నెలకు 2,500 ఆర్థికంగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఈ పథకంలో వార్షిక గ్రాంట్ రూ.15,000, వరి పంటలకు రూ.500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12,000 ఇస్తామని చెప్పే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గృహ జ్యోతి గ్యారెంటీ కింద, అన్ని గృహాలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ ను ఇస్తామని, ఇందిరమ్మ ఇండ్లు హామీ కింద సొంత ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, 5 లక్షలు అందజేస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ఉద్యమించిన వారికి 250 చదరపు గజాల స్థలాలు,డబుల్ బెడ్రూమ్ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. విద్యార్థులు, యువకుల కోసం పథకాలలో రూ.5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డులు, ప్రతి జిల్లాలో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉంటాయని, వృద్ధులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కింద నెలవారీ రూ.4,000 పెన్షన్, రూ.10 లక్షల కవరేజీ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసి సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు హుస్సేన్,కార్పొరేటర్ లు మలిదు వెంకటేశ్వర్లు, లాకవత్ సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపా అధ్యక్షుడు కొంటేముక్కుల నాగేశ్వరావు, ఎంపీటిసి అశోక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెంటాల ప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరవత్ సుధాకర్, మారం కరుణాకర్ రెడ్డి, బీసి సెల్ జిల్లా ఉపా అధ్యక్షుడు గజ్జెలీ వెంకన్న,నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు అబ్బాస్, సేవా దల్ నగర అధ్యక్షుడు గౌస్, మూజహిద్, గజ్జి సూరి బాబు, అసబోయిన శ్రీశైలం, భూక్యా రమేష్,పర్వత శ్రీను,సయ్యద్ మహమూద్, చింతల ఉపేందర్, రఘునాథ పాలెం మండల కాంగ్రెస్ నాయకులు రేమల్లే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కష్టాలు తీర్చేది

# కాంగ్రెస్ మాత్రమే

**ఇంటింటికి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల ప్రచారం**

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, ఆళ్ల మురళి, తూము.చౌదరి**

**(కొత్తగూడెం-విజయంన్యూస్):**



బంగారు తెలంగాణలోని ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు సమగ్ర ప్రణాళిక చేసిన కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, ఆళ్ళ.మురళి,తూము చౌదరి కొత్తగూడెం మున్సిపాలిటీ 20 వార్డులో ఇంటింటికి వెళ్లి వివరించారు. స్థానిక కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ వారికి కరపత్రాలను అందజేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేద మధ్య తరగతి ప్రజల కష్టాలు పోగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ పక్క ప్రణాళిక చేసిందన్నారు. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించిన నూతన గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ తెలంగాణలో సొంతిల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఆర్థిక సాయంగా అందిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నామని, చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ. 4,000 పింఛన్ ఇస్తామన్నారు. పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ. 15,000 చెల్లిస్తామని కౌలు రౌతులకు కూడా దీన్ని వర్తింపజేస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 సాయం అందిస్తామని, వరి పండించే వారికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తామని వివరించారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సాయం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వివరించినట్టు చెప్పారు. తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు తర్వాత 6 కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను సామాన్య నిరుపేద ప్రజలకు తప్పకుండా అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, మహేష్, నరేష్, నాగబాబు, సుందర్ లాల్ కోరి, సాయి, కనకరాజు, వెంకటేష్, రవి, బాలప్రసాద్ సత్తి రెడ్డి, వనమా రాము, అయూబ్, సతీష్, ఉదయ్ కుమార్, శేఖర్, సర్వేశ్వర రావు, సురేష్, పండు, నాగేంద్ర, ప్రవీణ్, రాకేష్ మణి, శ్రీకుమార్ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 6 పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం

### ఇంటింటికి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల ప్రచారం

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, ఆళ్ళ మురళి, తూము.చౌదరి



(కొత్తగూడెం-విజయం న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత తుక్కుగూడ విజయభేరి సభలో ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, ఆళ్ళ మురళి, తూము చౌదరి అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు లక్ష్మిదేవిపల్లి మండలం హమాలీ కాలనీ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను వివరించారు. స్థానిక కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను గురించి వివరిస్తూ గ్యారెంటీ కార్డులు అందజేశారు. పేద మధ్య తరగతి ప్రజల కష్టాలు పోగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ 6 పథకాలను అమలు చేస్తామన్నారు. సొంతిల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఆర్థిక సాయం, తెలంగాణ కోసం పోరాడిన తొలి మలి దశ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ. 4,000 పింఛన్ ఇస్తామన్నారు. పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ. 15,000 చెల్లిస్తామని కౌలు రౌతులకు కూడా దీన్ని వర్తింపజేస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12,000 సాయం అందిస్తామని, వరి పండించే వారికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇస్తామని వివరించారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఆర్థిక సాయం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నామని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు రాసే వారికి ఉచిత కోచింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వివరించినట్టు చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, తెలంగాణలో కూడ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత 6 కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను సామాన్య నిరుపేద ప్రజలకు తప్పకుండా అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోని తెచ్చేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, పార్టీ అభిమానులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ దయల్ సమ్మయ్య, రావు మధు, కొంపెల్లి వీరయ్య, మొలాలి, చోటే, చింత రమేష్, జ్ఞానముత్యం, మనోహర్,పని, నరేష్,కనకరాజు, రాజు, సాయి, పాషా, క్రాంతి, వెంకటేష్, రవి, సత్తి రెడ్డి, సతీష్, ప్రసాద్,గౌస్, అయూబ్, సతీష్, నాగేశ్వరరావు, సురేష్,పండు, నాగేంద్ర, ప్రవీణ్, శ్రీకుమార్,యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక ఉత్సవాలు ప్రారంభం

**ఏన్కూర్, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):**

మండల వ్యాప్తంగా సోమవారం వినాయక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వినాయక మండపాలు ముస్తాబయ్యాయి. మండపాల్లో రకరకాల గణేష్ విగ్రహాలు కొలువుదీరాయి. గణేష్ ఉత్సవాలతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఇవి తొమ్మిది రోజులపాటు జరగనున్నాయి. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రవి కోరారు. నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని సూచించారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**వెంటనే వారిని పర్మినెంట్ చేయాలి**

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**ఖమ్మం అర్బన్‌లో సమ్మెకు సంఘీభావం**

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)



అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. కనీస వేతనంగా 26 వేల రూపాయలు చెల్లించి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ తో పాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడాలని హెచ్చరించారు. ఐసిడిఎస్ కు సంబంధం లేని పనుల నుండి మినహాయించి పని ఒత్తిడి నుండి తగ్గించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలని కోరారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి ఐసిడిఎస్ను బలోపేతం చేయాలని, అంతేకాకుండా పక్కా భవనాలను అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అంగన్వాడీల పక్షాన పోరాడుతుందని కాంగ్రెస్ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## పాత పార్లమెంట్ ఆవరణలో ఎంపీల ఫోటో సెషన్

**- ఉపరాష్ట్రపతి, ప్రధానితో కలసి ఫోటో దిగిన బీఆర్ఎస్ నేతలు కే. కేశవరావు, నామ నాగేశ్వరరావు, పార్టీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు**

(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)

కొత్త పార్లమెంట్ భవనంలో చట్ట సభల కార్యకలాపాలు మంగళవారం ప్రారంభమైన నేపథ్యంలో 75 ఏళ్ల లో అనేక కీలక ఘట్టాలకు కేంద్ర బింధువుగా నిలిచిన పాత పార్లమెంట్ భవనం ప్రాంగణంలో ఎంపీలతో ఫోటో సెషన్ జరిగింది. పాత భవనం జ్ఞాపకాలను పదిలపరుచుకుంటూ లోక్ సభ, రాజ్యసభ సభ్యులంతా కలసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభ సభ్యులు విడివిడిగా ఫోటోలు దిగి, పాత భవనానికి ఉద్వేగపూరితంగా వీడ్కోలు పలికారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ,రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా , రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ముందు వరుసలో కూర్చోగా వారితో పాటు బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, తదితర పార్టీ ఎంపీలు కూర్చున్నారు.

### కొత్త పార్లమెంట్ భవన్‌లో ఎంపీ నామ నాగేశ్వరరావు

ఎంపీలతో సమావేశం అనంతరం ప్రధాని నరేంద్రమోదీ ఎంపీలతో కలసి కొత్త పార్లమెంట్ భవనానికి కాలినడకన చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీలంతా పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభ లీడర్ నామ నాగేశ్వరరావు నేతృత్వంలో కొత్త పార్లమెంట్‌లో ఆశీనులయ్యారు. లోక్ సభలో ముందు వరుసలో ఎంపీ నామ ఆశీనులయ్యారు.



## చిన్నారి సిద్ధూకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం

**తల్లాడ సెప్టెంబర్ 19 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన వేముల రామారావు పద్మ దంపతులకు కుమారుడు సిద్దు అన్న ప్రసన్న వేడుక మంగళవారం గార్లబడ్డు గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ పాల్గొని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అక్షింతలు వేసి చిన్నారినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, దగ్గుల నాగిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, గోవింద నరసింహారావు, మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యానవన పంటల సాగుపై అవగాహన

**ఏన్కూరు, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):**

మండల పరిధిలోని నూకలంపాడు, జన్నారం, రాజలింగాల, తిమ్మరావుపేట, రాయమాదారం గ్రామాల్లో మంగళవారం ఉద్యానవన పంటల సాగుపై ఏపీడి వెంకటపతి రాజు రైతులకు అవగాహన కల్పించారు. వాటర్ షెడ్ పథకం క్రింద ఈ ఐదు గ్రామపంచాయతీలు ఎంపికయ్యాయి. ఐదు ఎకరాల లోపు ఉన్న సన్న చిన్న కారు రైతులకు ఆయిల్ ఫాం, మామిడి, నిమ్మ, మునగ, బత్తాయి, సపోటా, జామ తదితర పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఏపీడి వెంకటపతి రాజు రైతులకు వివరించారు. పొలాల గట్ల మీద కొబ్బరి మొక్కలు నాటేందుకుగాను ఎకరానికి 40 మొక్కలు అందించడం జరుగుతుందని, మొక్కలు ధర ప్రకారం రైతులు కొంత భరిస్తే, ప్రభుత్వం కూడా కొంత భరిస్తుందని అన్నారు. మొక్కల సంరక్షణకు కూడా ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీడి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేష్, ఏపీఎం హరినారాయణ, ఏపీఓ సూరయ్య, సర్పంచులు, సెక్రెటరీలు, టిఏలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

**ఏన్కూరు, సెప్టెంబర్ 19(విజయం న్యూస్):**

గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. మండల పరిధిలోని జన్నారం, నూకలంపాడు గ్రామాల్లో సుమారు 20 లక్షల రూపాయల వ్యాయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే రాములు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని, విద్య, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు, సాగునీరు తదితర రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, సర్పంచులు ధరావత్ పద్మ, ఇంజం శేషగిరిరావు, స్వర్ణ శిరీష, అడపా రామారావు, పిఆర్ డిఈ వెంకటరెడ్డి, ఎంపీడీవో వేణుమాధవ్, ఏఈ వెంకటేశ్వరరావు, రేగళ్ల నాగయ్య, శ్రీను, పులపాల నరసింహారావు పాల్గొన్నారు.

# తుమ్మల @ఖమ్మం



(మొదటిపేజీ తరువాయి..)

(కూసుమంచి-విజయంన్యూస్)
కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న ఖమ్మం నియోజకవర్గం.. మొదటి నుంచి ఓ సామాజిక వర్గానికి కేంద్రంగా మారింది.. 1952 నుంచి ఖమ్మంకు 17 మంది ఎమ్మెల్యే లు పనిచేయగా అందులో 80శాతం మంది ఎమ్మెల్యేలు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యేలుగా పనిచేశారు. మొత్తం 16సార్లు ఎన్నికలు జరగ్గా అందులో 1952 నుంచి 57వరకు పీడీఎఫ్ పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారు. ఆ తరువాత 1959 నుంచి 2018 వరకు మొత్తం 15 సార్లు ఎన్నికలు జరగ్గా అందులో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు నాలుగు సార్ల చొప్పున గెలిచారు. టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కొక్క సారి విజయం సాధించాయి. కమ్యూనిస్టుల పరంగా చూస్తే 8సార్లు వాళ్ళే ప్రాతినిధ్యం వహించారు. అందులో రజబ్ అలీ,యూనిస్ సుల్తాన్, అనంత రెడ్డి మినహా అందరూ ఖమ్మం సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యే లు పని చేశారు. నల్లమల గిరిప్రసాద్, రాంకిషన్ రావు, పువ్వాడ నాగేశ్వరరావు, తమ్మినేని వీరభద్రం, తుమ్మల నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్ ఇలా అందరు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు.

## కమ్మ వర్సెస్ కమ్మ

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చాలా లాజిక్ ను ప్రదర్శిస్తుందనే చెప్పాలి. కర్నాటక లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ తా వ్యూహాత్మకంగా ముందుకు సాగిందో..అదే స్టాటజీని తెలంగాణలో అమలు చేసే అవకాశం కన్పిస్తోంది. అందుకే ప్రత్యర్థి సామర్థ్యం, సామాజిక వర్గాన్ని అంచనా వేసి టిక్కెట్ లు కేటయించే అవకాశం ఉంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో కూడా అదే స్టాటజీని ఫాలో అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా పాలేరులో రెడ్డి, ఖమ్మం లో కమ్మ, కొత్తగూడెం లో బీసీ అభ్యర్థులు సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ లకే టిక్కెట్లు ఇచ్చింది. అందులో భాగంగానే ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థిగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారిని పెట్టాలని భావిస్తోంది.

## 10మంది దరఖాస్తులు

జనరల్ స్థానమైన ఖమ్మం నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు మొత్తం 10 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. మహ్మద్ జావిద్, చోటా బాబా, మానుకోండి రాధా కిషోర్, పరుచూరి మురళి కృష్ణ, లోకేష్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం, నున్నా రామకృష్ణ, ఇటీవలే పార్టీ మారిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మువ్వా విజయ్ బాబు కాంగ్రెస్ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పార్టీని నమ్ముకుని పదేళ్ళుగా పార్టీ కోసం పనిచేసిన వారికో ఎవరికో ఒకరికి టిక్కెట్ వస్తుందని వారు ఆశించారు. ముఖ్యంగా మహమ్మద్ జావిద్, మానుకోండ రాధా కిషోర్, చోటా బాబా, నున్నా రామకృష్ణ ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. మహ్మద్ జావిద్ కు టిక్కెట్ కన్ఫామ్ అని గత పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడుతూ కష్టకాలంలో పార్టీని, నమ్మిన కార్యకర్తలను కాపాడుకుంటూ వచ్చాడు. మొన్నటి వరకు జావిద్ టిక్కెట్ కన్ఫామ్ అని అనుకున్నారు. కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక కొంత కన్ఫ్యూజన్ క్రియేట్ అయ్యింది. పొంగులేటి లేదంటే మువ్వా విజయ్ బాబుకు టిక్కెట్ అని ప్రచారం జరిగింది.. మువ్వా విజయ్ బాబు ఇప్పటికే నియోజకవర్గంలో వాడవాడకు కాంగ్రెస్ పేరుతో తిరుగుతున్నారు. అయితే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అండదండలు ఉన్న జావిద్ కు కచ్చితంగా టిక్కెట్ వస్తుందని ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంలో

## తుమ్మలకే టిక్కెట్..?

ఖమ్మం యోజకవర్గంలో మొత్తం 10 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకోగా, అసలు దరఖాస్తు చేసుకోకుండా ఉన్నఫలంగా తెరపైకి వచ్చిన నేత తుమ్మల నాగేశ్వరరావు. ఆయన పార్టీలో చేరడంతో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి.. బీఆర్ఎస్ పార్టీ నుంచి పాలేరు టిక్కెట్ ఆశించి భంగపడిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తన బల నిరూపణ చేసి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. జిల్లాకు చేరిన మొదటి రోజున జరిగిన మీడియా సమావేశంలో కచ్చితంగా పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. అయితే రాజకీయ పరిణామల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహరాల ఇంచార్జ్ మాణిక్యారావు ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడి రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎన్నికల ప్రచార కమిటీకో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సహా జిల్లా ముఖ్యనాయకులందరు తుమ్మలను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరారు. దీంతో ఆయన తన డిమాండ్ ను కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టారు. పాలేరు నియోజకవర్గ టిక్కెట్ తనకే కేటాయించాలని, తన కుమారుడికి ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వాలని, అలాగే మరికొన్ని డిమాండ్ చేశారు. అందులో పాలేరు టిక్కెట్ గురించి తుమ్మలకు క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడ పోటీ చేస్తానన్న టిక్కెట్ ఇస్తామని అధిష్టానం అంగీకరించి హామినిచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ డిమాండ్ అంగీకారమేరకే తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ లో చేరుతున్నట్లు గాంధీభవన్ లో గుసగుసలాడుతున్నారు. అయితే తుమ్మల ఖమ్మంలో అయితే ఈజీగా గెలుస్తారని పార్టీ భావిస్తోంది. ఇదే విషయాన్ని తుమ్మలకు కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సమాచారం. తుమ్మల నాగేశ్వరావు ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఆయన లక్ష్యం సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయం లో కలిపి జిల్లాను సస్యశ్యామలం చేయడం. ఆ లక్ష్యం నెరవేరాలంటే ఆయన ఖమ్మంలో గెలుస్తే సరిపోతుందా..? పాలేరులో పోటీ చేస్తే బాగుంటుందా..? అనే అంశంపై తుమ్మల నాగేశ్వరావు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 20న లేదా 22న పాలేరుకు తుమ్మల..?

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తుమ్మల నాగేశ్వరరావు మొదటిసారిగా ఖమ్మం జిల్లాకు రాబోతున్నారు. ఈనెల 20 లేదా 22న ఆయన హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ నేతగా ఖమ్మం జిల్లాకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ రోజు జిల్లా సరిహద్దు నుంచి భారీ ర్యాలీగా పాలేరు నియోజకవర్గం వరకు కొనసాగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కూసుమంచి మండల కేంద్రంలో సభ, ఖమ్మంలోని గోళ్ళగూడెం తన నివాసం వద్ద మీటింగ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ రోజున తుమ్మల రాజకీయ భవిష్యత్ పై తుదినిర్ణయం చేసి ప్రకటించనున్నట్లు, విషయాన్ని తెల్చి చెప్పే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పస్ట్ఈజ్ బెస్ట్ కార్యక్రమంగా ఉండాలనే ఆలోచనతో తుమ్మల వర్గీయులు భారీ జనసమీకరణ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే పాలేరు టిక్కెట్ తుమ్మలకు దక్కుతుందా..? ఖమ్మం నియోజకవర్గం వైపు వెళ్లే అవకాశం ఉందా..? చూడాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే మరీ..?

# బంగారు తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి..)




పథకాల గ్యారెంటీ కార్డు లతో ప్రజలకు వద్దకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గడప గడపకు గ్యారెంటీ కార్డుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తాము కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షించిన బంగారు తెలంగాణ నిర్మాణం కాంగ్రెస్ తో సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ హస్తం సామాన్యులకు అభయహస్తం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు ప్రకటనలు ప్రజలకు భరోసా అన్నారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అవుతున్న బిఆర్ఎస్ పాలనలో పేదల బతుకులు మారలేదన్నారు. రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నప్పటికీ పేదలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. తెలంగాణలో ప్రజల ప్రభుత్వం కాకుండా ఫ్యూడల్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నందునే పేదల అభివృద్ధి జరగడంలేదని వివరించారు. తెలంగాణలో ప్రజల ప్రభుత్వం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను చేసిన పాదయాత్రలు ప్రజల నుంచి వచ్చిన అనేక సమస్యలు విన్న తర్వాత ఈ ఆరు గ్యారెంటీ కార్డు హామీలను కాంగ్రెస్ నాయకత్వంతో చర్చించి అందరం కలిసి తీసుకొచ్చామని వెల్లడించారు. గతంలో ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేసినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఈ హామీలన్నిటిని కచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. మహాలక్ష్మి ప్రతి మహిళకు ప్రతినెలా రూ.2500లు, 500 కి గ్యాస్ సిలిండర్, రైతుభరోసా కింద ప్రతి ఏటా రైతులకు ఎకరాకు రూ.15000లు, రూ.12000లు వ్యవసాయ కూలీలకు ఇస్తామన్నారు. గృహాజ్యోతి ప్రతి ఇంటికి 200యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి ఐదులక్షల అందించనున్నామన్నారు. యువవికాసం కింద ప్రతివిద్యార్దికి ఐదులక్షల విద్యా భరోసా కార్డు, ప్రతిమండలంలో తెలంగాణ ఇంటెర్నేషల్ స్కూల్ ఏర్పాటు ద్వారా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించనున్నామన్నారు. చేయూత పింఛన్ ప్రతినెలా నాలుగు వేల రూపాయలు, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతను కల్పించనున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి సుభిక్షమైన పాలనను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు నిలువనున్నారని, రాష్ట్రంలో, దేశంలో ఏర్పడేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# రఘునాథపాలెం మండలానికి మహర్దశ.

బంజర నుండి మూలగూడెం వరకు రూ.1.40 కోట్లు..ఎన్ వీ బంజర నుండి మూలగూడెం వరకు రూ.1.20 కోట్లు, రఘునాథపాలెం బైపాస్ రోడ్ నుండి వయా నర్సింహులు చెరువు వరకు రూ.1.15 కోట్లు మంజూరు చేశారు. కోటపాడు నుండి పాపటపల్లి ఆర్అండ్ బీ రోడ్ వయా మంచిన చెరువు వరకు రూ.2.85 కోట్లు.. మొత్తం రూ.12.40 కోట్లతో కొత్త రోడ్లు మంజూరు చేశారు. ఇప్పటికే మండలంలో ఆగస్ట లో వివిధ గ్రామాలను కలుపుతూ ఉన్న 6 మట్టి రోడ్లకు బ్లాక్ టాప్ రోడ్లు మంజూరు చేస్తూ రు.13.10 కోట్ల ఉత్తర్వులను ప్రభుత్వం జీఓ జారీ చేసిది. ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు మంత్రి పువ్వాడ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా రోడ్ల అవశ్యకతను వివరించి పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ రహదారుల నిర్మాణం ద్వారా మంత్రి పువ్వాడ నిధులు మంజూరు చేయించారు. మంజూరైన పనులను త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, అడిగిన వెంటనే రోడ్ల కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి రవాణా మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు తెలిపారు. తమ అభ్యర్థన మేరకు కొత్త బీటీ రోడ్లను మంజూరు చేయించిన మంత్రి పువ్వాడకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.